03ATP31_03ATP31.qxd 31-01-2025 PM 11:34 Page 1



## హిందీ ప్రచార సభ హైదరాబాద్‌డైరీలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు - హాజరైన జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ డైరీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హారముతో అలంకరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తూ హిందీ ప్రచార సభ హైదరాబాద్ నిర్వహించే కోర్సులు, హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములను వివరించడం జరిగినది. గత ప్రభుత్వం ఎల్.పి. సెట్ నిర్వహించి హిందీ పండిత్ శిక్షణ కళాశాలల ప్రవేశాలు ఆపివేసిందని 2021 నుంచి ఎల్‌పి సెట్ నిర్వహించలేదని తద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు హిందీ టీచర్ ట్రైనింగ్ కోర్సు చదివే అవకాశమే లేకుండా పోయిందని గతంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే కళాశాలలకు హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వారానే ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రవేశాలను చేపట్టేవాళ్లు. అదే విధానంలో హిందీ ప్రచారసభకు పండిత శిక్షణ ప్రవేశాలు నిర్వహించే విధంగా ప్రత్యేక అనుమతి ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి నుండే హిందీ భాషను ప్రవేశ పెట్టాలని, రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్, కెజిబివిలలో ఒక్క పిజిటి హిందీ పోస్టు కూడ లేవని, చాలా ఇంటర్ మీడియెట్ కళాశాలలో జెఎల్ హిందీ పోస్టులు లేవని దీని వలన రాష్ట్రంలోని విద్యార్థులు ఇంటర్ మిడియెట్‌ను హిందీ చదివే అవకాశమే లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి, కోశాధికారి గిరిధర్‌రావు, తెలంగాణ హిందీ ప్రచార సభ హైదరాబాద్ సెక్రెటరీ ఎకె.రాజు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను దూషించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

విలేకరులను బెదిరించడం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌కు తగదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిషత్ ముందున్న స్వర్గీయ ఎస్.టి.రామారావు విగ్రహానికి విలేకరులను చంపుతామన్న ధోరణిలో బెదిరించిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై చర్యలు తీసుకోవాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. పార్టీ లు మారడం విలేకరులను బెదిరించి దర్బార్ పాలన సాగించాలనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మానుకోవాలన్నారు. అధికారులు ప్రజల సమక్షంలోనే విలేకరులను రైలు పట్టాలపై పడుకోబెడతా నేను ఎవరికీ భయపడను నన్ను ఎవరు ఏం చేసుకోలేరని అహంకారపూరితంగా మాట్లాడిన ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కెపి రాజు, మానవ హక్కుల వేదిక నారాయణస్వామి, తెలుగు వెలుగు టివిరెడ్డి, పిహెచ్‌పిఎస్ మన్నె పాకుల మాధవ్, జేఏసి నాయకులు రామకృష్ణ, వెంకటేష్, సుధాకర్, నారాయణస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆర్యవైశ్యుల ఇలవేల్పు స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిన కలియుగ పార్వతీదేవి వాసవీమాత

### పల్లకి సేవలో అమ్మవారు - పామిడిలో ఘనంగా వాసవీ ఆత్మార్పణ దినోత్సవం

పామిడి, జనవరి 31 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఇలవేల్పు స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిన కలియుగ పార్వతీదేవి వాసవీమాత అని పలువురు కొనియాడారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు శుక్రవారం ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన మాతృమండలి సభ్యులు క్షీరాభిషేకం సహస్ర నామ పారాయణం పఠించి అష్టోత్తర శతనామవవలి కుంకుమార్చన చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రాకారోత్సవం జరిపారు. ఎంపిడిఓ తేజోష్ణ, గ్రామప ంచాయతీ కార్యదర్శి గోపాల్, డిప్యూటీ డిఈఓ శ్రీదేవి, పలువరు పట్టణ ప్రముఖులు, పెద్దఎత్తున తరలివచ్చిన భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవారి కృపకు పాత్రుల య్యారు. వాసవీ మాతకు దేశవ్యాప్తింగా ఆలయాలు ఉన్నాయన్నారు. ధుష్టులను శిక్షించి శిష్టులను రక్షించటానికి జగజ్జనని కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారని తెలియజేస్తూ శ్రీ వాసవీ అమ్మవారి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు. అహిసం, ఆత్మత్యాగానికి, శాంతికి ప్రతిరూపమైన అమ్మవారిని పూజిస్తే శాంతి, సంపద, రక్షణ ఆశీస్సులు మెండుగా లభిస్తా యని తెలిపారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీమాత ఆత్మార్పణ చేస్తూ అగ్ని ప్రవేశం చేశారని వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.నారాయణమూర్తి, పామిడి అధ్యక్షులు ఉపేంద్ర, బి.వి.రత్నమయ్య, ఆలయ ధర్మకర్త సాయిప్రసాద్, నల్లయ్య, శివరంగయ్య, రామ్మోహన్, సుధాకర్, మాతృమండలి అధ్యక్షురాలు రాజేశ్వరి, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలకంరణలో దర్శనమిస్తున్న వాసవీమాత



.అమ్మవారి పల్లకి సేవలో ఎంపిడిఓ తేజోష్ణ.

## ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి రతలి రండి

### - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వం లో లక్ష డప్పులు, వేల గొంతుల తో మాదిగల భారి ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తం గా హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఉప కులాలకు తీరని అన్యాయం, ద్రోహం మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడోపేడోతేల్చుకోవడానికి విచ్చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

## బిసి రుణాలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి

### - బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యంకు వినతి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

బిసి రుణాలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యంకు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేసినట్లు చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సి.లింగమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి కార్పోరేషన్ ఈడికి బిసి రుణాలు అందరికీ మంజూరు అయ్యేలా చూడాలని అప్లికేషన్ ఇవ్వడం జరిగి ఒదన్నారు. ఈ సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సి.నాగప్ప, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి జానకి, నాయకులు నాగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఈడికి వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ కళాశాలలో వర్క్‌షాప్‌పై సియుఇటి 2025 (పిజి)పై జిల్లా స్థాయి అవగాహన

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

కామర్స్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాలతో కలిసి కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా అనంతపురంలోని ప్రభుత్వ కళాశాల (ఎ)లో సియుఇటి 2025(పిజి)పై జిల్లా స్థాయి అవగాహన వర్క్‌షాప్ నిర్వహించబడింది. సెంట్రల్ యూనివర్సిటీల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సియుఇటి), సెంట్రల్ యూనివర్సిటీలు అందించే అపారమైన అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని ప్రభుత్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు యు.ప్రభాకర్‌రెడ్డి, సి.సుంగళి, జి.శేఖర్, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యన్‌టిఆర్ భరోసా పింఛను పథకం

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉంది, సమాజంలోని పేద, బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు, అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని, వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా జనవరి 2025 నెలకు సంబంధించి అనంతపురం జిల్లాలో 2,82,754 ఫించన్‌దారులకు రూ.124.94 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలైంది.

## ఛలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న మనవి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా కురుగుంట, సజ్జల కాలువ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. 18 డప్పులు దొరికినవి ఇప్పటి వరకు 32 డప్పులు అయినవి కళాకారులకు కుంటెమ్మ గుడి దగ్గర ఫిబ్రవరి 6న రాత్రి 9 గంటలకు ఈచర్ వాహనం ఉంటుంది. మొత్తం అనంతపురం రూరల్ నుంచి 115 డప్పులుతో రెండు వాహనాలు బయల్దేరుతా యన్నారు. కావున డప్పు కళాకారులతో పాటు కార్యకర్తలు కూడా ఉండి వాళ్లకు టిఫిన్, భోజనాలు ఏర్పాటు చేసి సురక్షితంగా మనం తీసుకొస్తామని ప్రచారంలో చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

## కక్కలపల్లి, రాచానపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

అనంతపురం రూరల్,జనవరి31ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి,రాచానపల్లి పంచాయితీల్లో పశువైద్య శాఖ అధికారులు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి 320పసువులకు నట్టల మందులు అందజేసి అదే విధంగా 155 దూడలకు సాదారణ చికిత్సలు చేసి 98 వాటికి గర్బనిర్దారణ పరిక్షలు చేయడం వలన రైతులు లబ్దిపొందడం జరిగింది.అదే విధంగా 500 గొర్రెలు,మేకలలోని నట్టల నివారణ కోసం వాటికి మందు తాపించడం జరిగిందని డాక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పటిసి చంద్రకుమార్,టిడిపి మండల కన్వీనర్ సూర్య నారాయణ,సర్పంచ్ క్రిష్టయ్య,ఎంపిటిసి పెన్నోబిలేసు,రాచానపల్లి టిడిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి,డీలర్లు పసల ఆదినారాయణ, కుళ్లాయి బాబు,డాక్టర్లు రమేష్‌రెడ్డి,శారద,శ్వేత,పశు వైద్య సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ నిర్మలాకుమారికి ఘనంగా సత్కారం

శింగనమల, జనవరి 31 ప్రభాతవార్త

గత మూడున్నర సంవత్సరాలుగా శింగనమల ఎంపిడిఓగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీ విరమణ చేసిన ఎంపిడిఓ నిర్మలాకుమారికి తహశీల్దారు బ్రహ్మయ్య ఎంపిపి యోగేశ్వరి ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఏ భాస్కర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి -రంగనాయకులు దంపతులను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, వైఎస్ ఆర్‌సిపి నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఏపిఓ శ్రీదేవి, వెలుగు ఏపిఎం వీరనారప్ప, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి లీలారాణి, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం అధికారులు మండల వ్యాప్తంగా పని చేస్తున్న ఉపాధిహామీ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



ఎంపిడిఓ నిర్మలాకుమారిని సన్మానిస్తున్న తహశీల్దారు బ్రహ్మయ్య

## మండల అభివృద్ధికి కృషి చేసిన ఎంపిడిఓ నిర్మలాకుమారి

### - వైఎస్‌ఆర్‌సిపి మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, జనవరి 31 ప్రభాతవార్త

గత మూడున్నర సంవత్సరాలుగా శింగనమల మండల అభివృద్ధికి, ఎంపిడిఓ నిర్మలాకుమారి విశేషంగా కృషి చేశారని, వైఎస్‌ఆర్‌సిపి మండల నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఓ నిర్మ లాకుమారి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన ఆయన ఎంపిడిఓ నిర్మలాకుమారికి శాలువాతో సత్కరించి పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్‌ఆర్‌సిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, చౌరెడ్డి, గురుగుంట్ల వెంకటరాముడు, శ్రీకాంత్‌రెడ్డి, రమణారెడ్డి, జగన్‌రెడ్డి, నరసయ్య, ఆలీ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం

### మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్

అనంత పురం రూరల్, జనవరి 31 ప్రభాత వార్త : అనంత రూరల్ మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటలకు మొదలవుతుందని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మండల వ్యాప్తంగా వివిధ రకాల పెన్షన్లు 17072 ఉండగా పింఛనీదారులకు 7 కోట్ల 57 లక్షల రూపాయల పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శనివారం ఉదయం 7.30 గంటలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రూరల్ గ్రామ పంచాయతీ టీవీ టవర్ సమీపంలోని లెనిన్ నగర్ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ తెలిపారు.

## డీడీ ఆకస్మిక తనిఖీ...ఎస్సీ హాస్టల్స్ లోపాలు వెలుగులోకి..!

### హాస్టల్స్ రికార్డులు స్వాధీనం - గుత్తి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవోలకు మోమోలు జారీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ప్రతాప్ సూర్య నారాయణరెడ్డి ఐదు రోజుల క్రితం రెండు డివిజన్లలో పలు హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వహణ సరిగ్గా లేకపోవడం, రికార్డులు సక్రమంగా రాయకపోవడం ఓ మహిళా వార్డెన్ డ్యూటీలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్స్ రికార్డులను కూడా స్వాధీనం చేసుకు న్నారు. ఈనెల 28వ తేదీ సోషల్ వెల్ఫేర్ డీడీ గుత్తి డివిజన్ పరిధిలోని దిమ్మగుడి, పెద్దవడగూరు బాయ్స్,గర్ల్స్, పామిడి ఎస్సీ హాస్టల్స్‌ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆ నాలుగు హాస్టల్స్‌లో రికార్డులు పరిశీలి ంచగా...సరిగ్గా రాయలేదని, విద్యార్థులు ఉండాల్సిన దాని కంటే తక్కువ ఉండటం, నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో వార్డెన్లు నాగరాజు, సంజీవరా యుడు, ఆదినారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పామిడి మినహా మిగిలిన మూడు హాస్టల్స్‌కు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ మరుసటి రోజు ఉరవకొండ డివిజన్ పరిధిలోని రాకెట్ల ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను ఉదయం 8 గంటలకు తనిఖీ చేశారు. అప్పుడు ఇంకా విద్యార్థులకు టిఫెన్ పెట్టలేదని గమనించి వార్డెన్ ఓబుళయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉండాల్సిన విద్యార్థుల కంటే తక్కువ ఉన్నట్లు, రికార్డులు కూడా సరిగ్గా రాయకపోవడాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఉరవకొండ పట్టణంలో ఎస్సీ బాయ్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను తనిఖీ చేయగా అక్కడ కూడా విద్యార్థులు తక్కువగా ఉన్నారని, నిర్వహణ సరిగ్గా లేదని, రికార్డులను అప్‌డేట్ చేయలేదని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్కడే పక్కన ఉన్న ఎస్సీ బాయ్స్ పోస్ట్ మెట్రీక్ హాస్టల్‌ను తనిఖీ చేయగా అక్కడ కూడా ఉండాల్సిన విద్యార్థుల కంటే తక్కువే ఉన్నారని, నిర్వహణ లోపం కూడా ఉందని, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎస్సీ గర్ల్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను తనిఖీ చేయగా...వార్డెన్ లక్ష్మినారా యణమ్మ డ్యూటీలో లేరని, విద్యార్థులు కూడా ఒక్కరు కూడా లేరని గుర్తించారు. అలాగే ఏఎస్‌డబ్ల్యూవో ఆఫీసును తనిఖీ చేయగా అక్కడ అన్ని రికార్డులు పరిశీలించగా...అన్ని కరెక్టుగా ఉన్నాయి. అలాగే ఆ నాలుగు హాస్టల్స్ వార్డెన్లు ఏఎస్‌డబ్ల్యూవో ఆఫీసుకు పిలిపించి వారు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్ లక్ష్మినారాయణమ్మ స్థానికంగా నివాసం లేకుండా ప్రతి రోజు అనంతపురం నుండి ఉరవకొండకు రాకపోలు చేస్తున్న విషయం తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఏఎస్‌డబ్ల్యూవోను ప్రశ్నించగా...తాను గతంలో పనిచేసిన డీడీల దృష్టికి తీసుకు వచ్చానని సమాధానం ఇచ్చారు. అయినా కూడా నా దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని ఏఎస్‌డబ్ల్యూవో తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే తమపై డీడీ చర్యలు తీసుకుంటారని భావించి ఉరవకొండ డివిజన్‌లోని పలువురు వార్డెన్లు అనంతపురంలోని మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలవడానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో అక్కడికి వెళ్లి మీరు ఇలా రావడం మంచి పద్దతి కాదని, వెంటనే ఇక్కడ నుండి వెళ్లిపోవాలని మందలించారు. అయినా కూడా వార్డెన్లు వెళ్లకుండా అక్కడే ఉండి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పిఏ నుండి డీడీ ఫోన్ రావడంతో ఆయన కూడా తాను స్వాధీనం చేసుకున్న రికార్డులను చూపించడానికి మంత్రి నివాసానికి వెళ్లారు. అప్పుడు అక్కడికి ఇద్దరు ఉరవ కొండ, అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్ల సంఘం నాయకులు వెళ్లి వార్డెన్లను మందలించి, డీడీకి సర్దిచెప్పి ఆఫీసుకు తీసుకెళ్లారు. ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో వార్డెన్ల తరుపున డీడీకి క్షమాపణ చెప్పడం జరిగింది. అదే రోజు గుత్తి, ఉరవకొండ డివిజన్లకు సంబంధించిన రికార్డులను అందజేయాలని డీడీ ఏఎస్‌డబ్ల్యూవోలు రాధిక, రామ్మోహన్‌లకు మెమోలు జారీ చేశారు. అయితే డీడీ రెండు రోజులు సెలవు పెట్టడంతో తర్వాత ఏమి జరుగుతుందోనని వార్డెన్లు చర్చించుకుంటున్నారు.

## ఈనెల 5 వరకు గీతకుల కార్మికులు కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు అవకాశం

### - ఎక్సైజ్ శాఖ డి సి నాగమద్ద య్య

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

గీత కుల కార్మికులకు ఈనెల 5వ తేదీ వరకు కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమయ్య తెలిపారు

అనంతపురం జిల్లాలో 14 సత్య సాయి జిల్లాలో తొమ్మిది షాపులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చామని గీత కార్మికులు మాత్రమే ఈ షాపులకు దరఖాస్తు చేసుకో వచ్చుని వీరు ఏర్పాటు చేసే మద్యం షాపులకు ప్రభుత్వ ఫీజులో 50 రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభు త్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా ప్రైవేటు దుకాణాలు ఏర్పాటు చేసినప్పటి నుండి అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలోకి అక్రమ ంగా తరలిస్తున్న ఇతర రాష్ట్రాల మద్యాన్ని గుర్తించి 807 కేసులు నమోదు చేసి 845 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, 10వేల లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని అక్రమ రవాణా వినియోగించిన 116 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. ఇతర రాష్ట్రాల మద్యన్ని జిల్లా లోకి ప్రవేశించకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మద్యం తోపాటు గంజాయి రవాణాపై కూడా దృష్టి సారించామని తెలిపారు.

## ప్రముఖ రచయిత పామిరెడ్డి దామోదర్‌రెడ్డికి తెలుగు వెలుగు సత్కారం

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంకు చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పామిరెడ్డి దామోదర్‌రెడ్డికి ఇటీవల గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీలో తెలుగువెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భ ంగా టివి మాట్లాడుతూ.. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి, ఫౌండేషన్ అధ్యక్షురాలు శాంతి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈయన సాహిత్య రచనలతోపాటు అనేక సామా జిక సేవ కార్యక్రమాలలో ధాతృత్వం కలిగిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగు వెలుగు సంస్థ ప్రధాన కార్యదర్శి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు, మంచాల రామకృష్ణారెడ్డి, ఆకుమళ్ల, రహీం, యం. సాంబశివుడు, కె.సుబ్బరాయుడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.




ప్రముఖ రచయిత పామిరెడ్డి దామోదర్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

## సివిల్ రైట్స్‌డే నిర్వహించిన అధికారులు

కూడేరు, జనవరి 31 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం సివిల్స్ రైట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్, ఏఎస్ఐ రామానాయుడు, ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ టి.గురుప్రసాద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రెండు గ్లాసుల పద్దతి మానుకోవాలని బాల్య వివాహాలు అరికట్టాలని చదువు అందరికీ ఎంతో ముఖ్యమని యువత చెడు దారిన పడకుండా, పోషక పదార్థాలు కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పింఛన్లు గురించి వివరిస్తూ అత్యవసర సమయాలలో వాడాల్సినటువంటి డయల్ 100, 108 అంబులెన్స్ 104 అంబులెన్స్ నెంబర్లను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మీనుగ లలితమ్మ, విఆర్‌ఓలు తదితర రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



సివిల్ రైట్స్ గురించి వివరిస్తున్న పోలీసు అధికారులు

## రైతులు పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించండి

కూడేరు, జనవరి 31 ప్రభాతవార్త

పి.నారాయణపురం ఎస్సీ కాలనీలో హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చీనీ, అల్లనేరేడు, మామిడి, సపోటా మొక్కలు పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులు పండ్ల మొక్కల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ వారి పొలాల్లోకి వెళ్లి మొక్కలు పెంచుకోవడానికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరిగింది. దాదాపు 25 మంది రైతులు పేపర్లు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళసముద్రం మురళీ, జడ్పిఎస్‌ఎఫ్ వన్నూరప్ప, నారాయణపురం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మన్న, మారెన్న, సిపిఐ నాయకులు మల్లికార్జున, డీలర్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు, ఎంపి అక్కులన్న, పి.ప్రభాకర్, వన్నూరుస్వామి, టింగు అక్కులన్న, గ్రామ రైతులు బొంబాయి, ఓబులేసు, చిన్న ఆంజినేయులు, కర్నాలు ఓబులేసు, చిన్న ఓబులేసు, రామాంజినేయులు, పెద్ద కోలన్న, దాదాపు 50 మంది రైతులు పాల్గొన్నారు.



మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ప్రారంభం



. కార్యాలయాన్ని ప్రారంభించిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 31 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని అర్బన్ అండ్ పట్టణం ప్రభుత్వ ఖాజీగా రహమత్ నగర్‌కు చెందిన మౌలానామహమ్మద్ జైద్ రసాది నియమితులయ్యారు. ప్రభుత్వ ఖాజీ అనంతపురం అర్బన్ అండ్ పట్టణ కార్యాలయాన్ని శుక్రవారం లక్ష్మీనగర్‌లోని జెడ్డా కట్ట వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటకకు చెందిన దారుల్‌ఉలూమ్ ఉపాధ్యాయులు, మౌలానా ఆనీష్‌సాహెబ్ బాగేపల్లి చారుల్ ఉలూమ్ మదరస ప్రిన్సిపాల్ మౌలానా నజీర్‌సాహెబ్ హాజరయ్యారు. వారు కార్యాలయాన్ని ప్రారంభించి దువా చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మహబూబ్‌బాష, తహశీల్దార్ మహబూబ్‌బాష, హఫీజ్‌బషీర్ అహ్మద్, నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ ఎస్ఐ అల్లాబకాష్, తాజ్‌సాహెబ్, మౌలానముస్తాక్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గౌస్‌మోద్దిన్, మౌలానా సోహెల్‌కాజా, రసూల్, డాక్టర్ రఫీ, అబ్దుల్‌రసూల్, మానవహక్కుల సంఘం అధ్యక్షులు ముజాహిద్, రహమత్‌నగర్ మసీదు ఎంఎం బాష, అమీర్‌బాష, ముదసిర్‌మౌలానా, రియాజ్‌మౌలానా, ఇర్ఫాన్, అక్రమఖాన్, మౌలానా ఇర్ఫాన్, మౌలానా హర్షద్, మౌలానా అబ్దుల్లా, మౌలానా ఇర్షాద్, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఎస్ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహణ

అనంతపురం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఎంప్లాయిమెంట్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురంలోని కెఎస్ఎన్ మహిళ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 5 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు 95 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 48 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబ్ మేళీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సి సత్యలత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.వి.ప్రతాపరెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.అనురాధ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ నారాయణస్వామి, మహేష్, అలాగే నైపుణ్యాభివృద్ధి సిబ్బంది, సీడాప్ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులకు సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు.



జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ కె.సి సత్యలత



జాబ్ మేళాకు హాజరన నిరుద్యోగులు

## దళిత గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలి

### - ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.ఎన్నోళ్ల తిరుపాల్

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

దళిత సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా కరువు ప్రాంతమని అన్ని దళిత గ్రామాలలో ఉపాధిహామీ పనులు కల్పించి, వలసలు నివారించాలని, నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని, పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలోని దళిత కాలనీ వాసులు ఉపాధిహామీ పనులు కల్పిం చాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఏపిఓ అధికారులను కోరినప్పటికీ కొన్ని సంవత్సరాల నుంచి వాళ్లకి కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాల్, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య, ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు తూముచెర్ల సాకే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

